గవర్నర్ మారారు.. కానీ ప్రసంగ పాఠం మారలేదు

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు విజయ్ కుమార్

గద్వాల అర్బన్, మార్చి 12 : తెలంగాణ అసెంబ్లీలో జరిగిన గవర్నర్ ప్రసంగం పూర్తిగా కాంగ్రెస్ నాయకులు గాంధీ భవన్‌లో కూర్చొని తమ కాంగ్రెస్ డబ్బా ప్రచారాన్ని ప్రెస్‌మీట్ ద్వారా మాట్లాడినట్లు ఉందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కుర్వ విజయ్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో ఆరోపించారు. ఈ క్రమంలో ఆయన తెలియచేస్తు తప్పులతడక, అబద్దాల ప్రసంగాన్ని మాట్లాడింది గవర్నర్ కాదు రేవంత్ సర్కార్ అన్నారు. గత బడ్జెట్ సమావేశాల్లో పాత గవర్నర్ ప్రసంగానికి కొత్త గవర్నర్ ప్రసంగానికి పెద్ద తేడా లేదు. గవర్నర్ మారారు కానీ ప్రసంగం పాఠం మార లేదన్నారు. ఒక్క ఫ్రీ బస్సు పథకం తప్ప మిగతా అన్ని పథకాల మీద అబద్దాలు మాట్లాడింది రేవంత్ సర్కార్ అన్నారు. పూర్తి రుణమాఫీ కాక ఇంకా ప్రతిగ్రామంలో గ్రామ సభలు పెడితే కుప్పలు తెప్పలుగా రుణమాఫీ కానివారు క్యూ కడ తలన్నారు. సంపూర్ణ రైతు రుణ మాఫీ కాకపో యిన రేవంత్ సర్కార్ గవర్నర్‌తో అబద్దాలు మాట్లాడించిందన్నారు.

ఆరోగ్యంపై అవగాహన పెంచాలి

- **కంటి అద్దాలను పంపిణీ చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే**

విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే

గద్వాల టౌన్, మార్చి 12 : ఆరోగ్య సమస్యలు తలెత్తక ముందే ముందస్తు జాగ్రత్తలపై విద్యార్థులో అవగాహన పెంచాలని కలెక్టర్ సంతోష్ వైద్యా ధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు కంటిఅద్దాల పంపిణీ కార్యక్రమాన్ని చేప ట్టారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మో హన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లా డుతూ.. జిల్లాలో 1784 మంది విద్యార్థులు కంటిసమస్య లతో బాధపడుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఈ మేరకు మొదటివిడతలో 361మంది విద్యార్థులు అద్దాలను పంపిణీ చేస్తామని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్య సూత్రా లను పాటిస్తూ సమస్యలను అధిగ మించాలని సూచించారు. అనంతరం పాఠశాలలో నెలకొన్న సమస్యలను పాఠశాల విద్యార్థిని కలెక్టర్ దృష్టికి తీసు కొచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల కృషితో అన్ని మండలాల్లో 40 శాతం విద్యాభివృద్ధి చేయడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి డీఎం హెచ్‌వో డాక్టర్ సిద్ధప్ప, జిల్లా విద్యాశా ఖా ధికారి అబ్దుల్ ఘని, హెచ్ఎం జహీరుద్దీన్ పాల్గొన్నారు.

సమాజానికి ఉపయోగ పడేలా చేయాలి

గద్వాల టౌన్, మార్చి 12 : విద్యార్థులు పుస్తకాలలో నేర్చుకునే విష యాలను నిజ జీవితంలో ప్రయోగించి సమా జానికి ఉప యోగప డేలా చేయాలని కలెక్టర్ సంతోష్ విద్యా ర్థులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని ఎంఎఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం మానవ సంక్షేమంపై జీవ విజ్ఞాన దృక్ప థాలపై సెమినార్‌ను నిర్వహించారు. కార్య క్రమానికి ఆయనతో పాటు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యా ర్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో సెమినార్లు ఎంతో ఉప యోగపడ తాయన్నారు. పరిశోధనా ఆసక్తిని పెంపొందిం చుకోవాలన్నారు. అనంతరం సెమినార్ పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కలందర్ బాషా, బొటానిస్ట్ డాక్టర్ స్వర్ణలత, సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

మహిళలు ఎదిగితేనే సమాజం అభివృద్ధి

గద్వాల, మార్చి 12 : మహి ళలు ఎదిగితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని, మహి ళలు అన్ని రంగాల్లో రాణించే విధంగా సమాజంలో ప్రతిఒక్కరు మహిళా సాధి కారతకు కృషి చేయాలని కలెక్టర్ సంతోష్ కోరారు. బుధ వారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశుసం క్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జా తీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కృష్ణమో హన్‌రెడ్డి, ఎస్పీ శ్రీనివాస్ రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. మహి ళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని జిల్లాలో 30 నుంచి 40 మంది మహిళా అధికారులు వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు.ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. మహి ళలు అన్ని రంగాల్లో రాణించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ.. మహి ళలపాత్ర సమాజంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిందని, పురా ణాల్లో కూడా మహి ళలకు ఎక్కువ ప్రాధాన్యత ఉందన్నారు. విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సమావేశంలో అదన పుకలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, అధికా రులు సునంద తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదామును తనిఖీ చేస్తున్న కలెక్టర్

ఈవీఎంలకు కట్టుదిట్టమైన భద్రత

- **వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి టౌన్, మార్చి 12 : జిల్లా కేంద్రంలోని ఈవీ ఎంల గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని కలె క్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రం లోని ఆర్డీవో కార్యాలయం వెనుక ఉన్న ఈవీఎం , వీవీ ప్యాట్ గోదా ముకు త్రైమాసిక తని ఖీల్లో భాగంగా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీ ప్యాట్ల భద్రతకు చేసిన ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమె రాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు. అదనపుకలెక్టర్ రెవిన్యూ వెంక ట్ేశ్వర్లు, ఆర్డీవో సుబ్రమణ్యం, తాసీల్దార్ రమేశ్‌రెడ్డి, వివిధ రాజ కీయ పార్టీల ప్రతినిధులు ఉన్నారు.

పంటల నమోదు పక్కగా నిర్వహించాలి : కలెక్టర్

పెబ్బేర్, మార్చి 12 : జిల్లాలో రైతుల పంటల వివరాల ను నమోదు చేసే క్రాప్ బుకింగ్ సర్వేను అదికారుల ఎ లాంటి తప్పులకు తావు లేకుండా పక్కగా చేపట్టాలని కలె క్టర్ ఆదర్స్ సురభి పేర్కొన్నారు. బుధవారం ఆయన మండ లంలోని కంచిరా ఫ్తుల్లిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న రైతుల పంటల నమోదు కార్య క్రమంను పరి శీలన చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అది కారి గోవిం డ్ాయిక్, తా స్ీదార్ లక్ష్మీ, ఏవో నరేశ్, కార్తిక్ తదితరులు ఉన్నారు.

ఆస్తిపన్ను చెల్లించాలి

అయిజ, మార్చి 12 : పట్టణ ప్రజలు ఆస్తిపన్నులు సకా లంలో చెల్లించి పట్ట ణాభివృద్ధికి సహకరించాలని మున్సి పల్ కమిషనర్ సీహెచ్ సైదయ్య కోరారు. బుధవారం అయిజ పట్ట ణంలోని పలు వార్డుల్లో కమిషనర్ పర్యటించి ఆస్తిపన్ను వసూలు చేశారు. 2024-25 ఏడాదికి గాను 8,048 గృహాలు, వాణిజ్య సముదా యాలకు రూ.1.69 కోట్ల ఆస్తిపన్ను వసూలు చేయాల్సి ఉందన్నారు. ఇప్ప టిదాకు రూ.1.2 కోట్లు వసూలు చేశామని, రూ. 57లక్షల ఆస్తి పన్ను వసూలు చేయాల్సి ఉందన్నారు.కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు అడివన్న, ఆంజ నేయులు పాల్గొన్నారు.

ముగియనున్న కందుల కొనుగోళ్లు

అలం పూర్, మార్చి 12 : మార్క్‌ఫెడ్ సౌజన్యంతో అలం పూరు చౌరస్తా వ్యవసాయ మార్కెట్ యార్డులో జనవరి నెలలో 30వ తేదీన ప్రభుత్వ మద్దతు ధరతో ప్రారంభమైన కందుల కొను గోళ్లు ఈ నెల 20వతేదీ వరకు ముగుస్తుం దని పీఏసీసీఎస్ అధ్య క్షుడుకాంకావ్ల ధై కందులు అమ్ము కునే రైతులుంటే 20వ తేది లోపు అలం పూరు వ్యవసాయ మార్కెట్ యార్డుకు తీసుకురావాలని కోరారు.

ఎక్కువ ప్యాసింజర్లను తరలించొద్దు

ధరూరు, మార్చి 12 : పరిమితికి మించి వాహనాల్లో ప్యాసింజర్లను తరలిస్తే కేసులు, పెనాల్టీలు చెల్లించాల్సి వస్తుందని ఎస్సై కొండా శ్రీహరి హెచ్చరించారు. బుధ వారం ఆయన మండల కేంద్రంలోని పారు ళ్ల స్టేజి దగ్గర రాయిచూరు ప్రధాన రహదారిపై కూలీలను తరలించే బొలేరో వాహనాలకు స్పెషల్ డ్రైవ్‌చేసి పట్టుకుని కౌన్సె లింగ్ చేశారన్నారు.అలాగే డ్రైవర్లకు ఫైన్‌లు వేసి, కౌన్సెలింగ్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయనతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు

అమరచింత, మార్చి 12 : మద్యం తాగి వాహనాలను నడిపితే కఠిన చర్యలు తప్పువని ఎస్సై సురేశ్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఆయన తమ సిబ్బందితో కలిసి మండలంలోని క్రిష్ణంపల్లి గ్రామంలోని ఇందిరాగాంధీ చౌర స్తాతో వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు ఆర్సీని తమ దగ్గరే ఉంచుకోవా లని సూచించారు.

అవగాహన సదస్సు

వనపర్తి టౌన్, మార్చి 12 : జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం వికసిత్ భారత్ యూత్ పార్ల మెంట్ అవగాహన సదస్సును నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి నోడల్ కో-ఆర్డి నేటర్‌గా నరసిం హాలు హాజరై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. వీడి యోలు, ఫొటోల ద్వారా విద్యార్థులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఇందులో ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయిలో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు గట్టయ్య, దామోదర్‌రెడ్డి, శ్రీనివాస్, పుష్ప తదితరులు ఉన్నారు.

మై భారత్ యూత్ పోస్టర్ ఆవిష్కరణ..

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో-ఎడ్యు కేషన్)లో బుధవారం ఎన్ఎ స్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మై భారత్ యూత్ పార్లమెంట్ పోస్టర్‌ను కళాశాల ప్రిన్సి పాల్ రఘునందన్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా కో-ఆర్డినేటర్ డాక్టర్ నరసింహులు, ప్రిన్సిపాల్ రఘునం దన్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు దాంసింగ్, రామకృష్ణమూర్తి, యాదగిరి గౌడ్, సుని తాబాబు, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

గూడ్స్ వాహనాల్లో ప్రయాణికులను తరలించొద్దు

గద్వాల అర్బన్, మార్చి 12 : గూడ్స్ వాహనాల్లో ప్రయా ణికులను తరలించరాదని ఎంవీఐ రాములునా యక్ గూడ్స్ వాహనాల డ్రైవర్లను హెచ్చరించారు. జిల్లా రవాణాశాఖ అధికారి వెంక ట్ేశ్వర్లు ఆదేశాల మేరకు బుధ వారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని కొన్ని గూడ్స్ వాహ నాల్లో ప్రయా ణికులను తరలిస్తున్న వాటిని తనిఖీ చేసి గుర్తించి పట్టు కొని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఎంవీఐ రాములు నాయక్ మాట్లాడుతూ జిల్లాలో గత కొంత కాలంగా గూడ్స్ వాహనాల్లో అధిక మొత్తంలో ప్రయా ణికులు తరలిస్తు రోడ్డు ప్రమాదాలకు గుర వ్ుతున్నట్లు తెలిపారు. ఎంవీఐ వెంట సిబ్బంది రుషి, గోవింద్ తదితరులున్నారు.

చేపలపెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలి

వనపర్తి టౌన్, మార్చి 12 : జిల్లాల్లోని చెరు వ్ులు, కుంటల్లో ఉన్న చేపల పెంపకం కోసం మత్స్యకారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ లక్ష్మప్ప ఓ ప్రకటనలో తెలిపారు. నీటి లభ్యతను, లోతు, విస్తీర్ణం చేపల కదలికలను ప్రతిరోజు గమనిస్తూ ఉండాల న్నారు. చేపలు ఉద యాన్నే చెరు వ్ులో నీటిపై బాగాన నోరు తెరు చుకొని ఉంటే ప్రాణవాయువు తక్కువగా ఉందని గమనించాలన్నారు. వెంటనే కొత్త నీరును అందులో చేర్చి చేపలను బ్రతికించవ చ్చని తెలిపారు. నీరు తక్కువగా ఉన్న ప్పుడు సున్నంను ఒక హెక్టార్‌కు 100 నుంచి 250 కేజీలు చెరు వ్ులో చల్లిన నీటి నాణ్యత పెరగడమే కాకుండా ప్రాణ వాయు శాతం పెరు గతుందని చెప్పారు. చని పోయిన చేప లను తొలగించి గోతిలో పూడ్చివేయాలని, ఇతర వివరా లకు మత్స్యశాఖ అధికారులను సంప్రదించాలని సూచిం చారు.

వేతనాలు చెల్లించాలని బిక్షాటన

పాన్‌గల్‌లో ఇంటింటా తిరిగి భిక్షాటన చేస్తున్న పారిశుధ్య కార్మికులు

పెద్దమందడి, మార్చి 12 : పెండిం గ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని బుధవారం మండల కేంద్రంలో గ్రామ పారిశుధ్య కార్మి కులు భిక్షాటన చేస్తు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. గత కొన్ని నెలల నుంచి జీతాలు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. కుటుంబ పోషణభారంగా మారిందని అప్పులు చేసి జీవనం సాగిస్తున్నామని ఆవే దన వ్యక్తం చేశారు.

వేతనాలు చెల్లించాలి

పాన్‌గల్, మార్చి 12 : పా రి శుధ్య కార్మికుల బకాయిలో ఉన్న పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బయ్యాయాద వ్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో పారి శుధ్య కార్మికులందరూ కలిసి ఇంటిం టికి తిరిగి విరా ళాలు చేసి భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదు నెలలుగా ప్రభుత్వం వేతనాలు చెల్లిం చడం లేదన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో గోపాల్ రావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్ర మంలో వివిధ గ్రామాల పారిశుధ్య కార్మి కులు పాల్గొన్నారు.

పెద్దమందడిలో భిక్షాటన చేస్తున్న పారిశుధ్య కార్మికులు

నైపుణ్యాభివృద్ధితోనే బంగారు భవిష్యత్తు

- **తెలంగాణ ఉద్యానవర్సిటీ వైస్‌చాన్స్‌లర్ రాజిరెడ్డి**

తోటలను పరిశీలిస్తున్న తెలంగాణ వైస్ చాన్స్‌లర్ రాజిరెడ్డి

పెద్దమందడి, మార్చి 12 : నైపుణ్యా భి వృద్ధితోనే విద్యార్థులకు బంగారు భవిష్య త్తు ఉందని తెలంగాణ ఉద్యానవర్సిటీ వైస్ చాన్స్‌లర్ రాజిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మోజర్ల ఉద్యాన కళాశా లలో ఎక్క గ్రూపు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కెరీర్ ట్రైనింగ్ కార్యక్రమా నికి ఆయన ముఖ్యఅతి థిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. రాష్ట్రంలోని ప్రతిపా ఠశాలలో విద్యా ర్థులకు మధ్యాహ్న భోజనంలో అవసర మైన కూరగాయలు, పండ్లు సొంతంగా పాఠశాలలో పెంచుకోవడానికి ఉద్యాన మో డల్ అభివృద్ధి చేస్తున్నామన్నారు. అనంత రం విద్యార్థుల అవగాహన క్షేత్రాలను పరి శీలించి మొక్కల సాంద్రత పెంచితే వేస విలోతోట పంటలను రక్షిం చుచ్చనన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ భగవాన్, అసోసియేట్ డీన్ డాక్టర్ సైదయ్య, ఎస్టేట్ ఆఫీసర్ నాగేశ్వర్‌రెడ్డి, అడ్వైజర్ వీరాంజ నేయులు, డాక్టర్ షహనాజ్, పూర్ణిమ మిశ్రా, శ్రీనివాస్, శంకర్‌స్వామి, గౌతమి, విద్య, నవ్య, శ్వేతా, భాస్కర్, విద్యార్థులు తది తరులుపాల్గొన్నారు.

గ్రూప్-2లో ర్యాంకు సాధించిన శేఖర్

గోపాల్ పేట, మార్చి 12 : మండలంలో ని లక్ష్మీదేవిపల్లికి చెందిన శేఖర్ ఇటీవల ప్ర క టించిన గ్రూప్-2 ఫలి తాల్లో రాష్ట్రస్థాయి లో 1060 ర్యాంక్, 7వ జోన్ ఎస్సీ పురు షుల విభాగంలో 2వ ర్యాంక్ సాధించాడు. తల్లిదండ్రులు నర్సింహ్, లక్ష్మీదేవమ్మల రెండో కుమారుడు. నాగర్‌కర్నూల్ మం డలం తూడికుర్తి జెడ్పీ ఉన్నత పాఠశాలలో, ఇంటర్, డిగ్రీ వనపర్తిలో చదివాడు.

గ్రూపు-1లో సత్తాచాటిన సుమశ్రీ

వనపర్తి టౌన్, మార్చి 12 : వనపర్తి మండలం చిమనగుంటపల్లికి చెందిన గోర్ల సుమశ్రీ గ్రూపు-1 మెయిన్స్‌లో 475.5 మార్కులు సాధించి సత్తా చాటింది. సుమ శ్రీకి 475.5 మార్కులు సాధించింది. తల్లి దండ్రుల సమాకారంతో మెయిన్స్‌లో సత్తా చా టిట్లు సుమశ్రీ చెప్పింది. దీంతో సుమ శ్రీని పలు వ్ుర అభినందించారు.

గ్రూప్ ఫలితాలను నిలిపివేయాలి

రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

అమరచింత, మార్చి 12 : ఏబీసీడీ వర్గీ కరణకు చట్టబద్ధత కల్పించేంత వరకు ప్ర భుత్వం గ్రూప్1, గ్రూప్ 2 ఫలి తాలతో పా టు అన్ని పరీక్షల ఫలి తాలను నిలిపివేయా లని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అ జ్జపాగ లక్ష్మణ్, సోంబాబు డిమాండ్ చే శారు. బుధవారం సం ఘం ఆధ్వర్యంలో ఆత్మ కూర్‌లో రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంద కృష్ణమాదిగ పిలుపు మేర కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో రిలే నిరాహార దీక్షలను చేపట్టడం జరుగుతుందని రిలే నిరాహార దీక్ష చేప ట్టిన వారికి పూలమాల వేసి ప్రారం భించారు. కార్య క్రమంలో మండల అధ్య క్షుడు కృష్ణ, సీనియర్ నాయకులు మా సన్న, బొరెల్లి రాము తదితరులు ఉన్నారు.

రైతులకోసం అహర్నిశలు శ్రమిస్తా

- **ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి**

ధరూరు, మార్చి 12 : సీఎం రేవం తిడ్డి రైతుల కష్టాలను తీర్చే నాయకుడని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో సబ్‌స్టేషన్ దగ్గర రైతులకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్ పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బండ్ల పాల్గొని ధరూరు, కేటీదొడ్డి మండలాల రైతులకు సుమారు 200 ట్రాన్స్‌ఫా ర్మర్స్ స్థానిక మండల మాజీ ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం రైతును ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతిపక్షాలు ఎన్నిరకాలుగా విమర్శలు చేసినా రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. కార్యక్రమంలో ఏడీఈ రమేశ్, మాజీ వైస్ ఎంపీపీలు సుదర్శన్‌రెడ్డి, రామకృష్ణనాయుడు, జెడ్పీటీసీలు పద్మా వెంకటేశ్వర్‌రెడ్డి, రాజ శేఖర్ పాల్గొన్నారు.

పారామెడికల్ కళాశాల రద్దు చేయాలి

వనపర్తి టౌన్, మార్చి 12 : జిల్లాలోని స్వర్ణ భారతి పారా మెడికల్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని డీఐఈవో ఎర్ర అంజయ్య ఏబీవీపీ సంఘం నేతలు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ అర్జున్ మాట్లా డుతూ.. పెబ్బేరులో యాజమాన్యం విద్యార్థుల నుంచి పరీక్ష ఫీజులు, కళాశాల ఫీజులు వసూలు చేసినప్పటికీ ఫీజులు బో ర్డుకు చెల్లించలేదన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్, మార్చి 12 : పీఎం ఇంటర్న్‌షిప్ పథకం కోసం అర్హులైన యువతీ యువకుల నుంచి దరఖాస్తులు ఆ హ్వానిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ జ్యోతి తెలిపారు. మార్చి 11 నుంచి 31వ తేదీ వరకు అవ కాశం ఉందని ఈ పథకంలో 21-24 వయస్సు కగిలిన వా రు పదోతరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లమా, పాలి టెక్నిక్, డిగ్రీ పూర్తిచేసిన యువతీ యువకులు అర్హులన్నారు. కుటుంబం లో ఎవ్వరూ కూడా ప్రభుత్వ ఉద్యోగిగా ఉండకూడదని చె ప్పారు. pminternship. mca.gov.in వెబ్‌సైట్‌లో దర ఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు 1800116090 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

బాలభవన్‌ను పునురుద్ధరించండి

గద్వాల టౌన్, మార్చి 12 : ఎందరో కళాకారులను తీర్చి దిద్దిన బాలభవన్‌ను పునురుద్ధరించాలని కోరుతూ న్యాయ వాది, మాజీ కౌన్సిలర్ భీంసేన్‌రావు బుధవారం అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయ ణకు వినతి పత్రాన్ని అందచేశారు. బాల భవన్‌ను పట్టిం చుకోక పోవడంతో శిథిలావస్థకు గురు వ్ుతు దని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

నూతన బ్యాంకు భవనం ప్రారంభం

మల్దకల్, మార్చి 12 : మండలకేం ద్రంలో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా భవనాన్ని బుధవారం యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ సత్యనారాయణ ముఖ్య అతి థిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరూ విని యో గిం చుకోవాలని సూచించారు. కార్యక్రమం లో మేనేజర్ గంగాదరం, ఎల్‌డీఎం అయ్య వ్ుడ్డి పాల్గొన్నారు.

వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

గోపాల్‌పేట, మార్చి 12 : జీవోనెంబర్ 81, 85 ప్రకారం 61ఏండ్లు నిండిన వీఆర్ ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వా లని ఆర్ఏల జేఏసీ బుధవారం అసెంబ్లీ ముట్టడికి పిలుపు నిచ్చింది. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ.. జేఏసీ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లేందుకు సన్నద్ధ మైన మండలానికి చెందిన వీఆర్ ఏలు, వారసులను పోలీ సులు అడ్డుకున్నారు.

మిస్సైనా బండారు వీరస్వామి మృతి

వీపనగండ్ల, మార్చి 12 : ఫిబ్రవరి 23వ తేదీన కొంత మంది శివ స్వాములతో కలిసి మండల కేంద్రానికి చెందిన బండారు వీరస్వామి (35) మృతి చెందిన ఘటన చోటుచేసు కున్నది. శ్రీశైలం మల్లికార్జునస్వామి దర్శనానికి కాలినడకన బయలు దేి.. నడవడానికి శక్తి చాలడం లేదని ఇంటికి వెళ్తా నన్ని చెప్పి తిరిగివచ్చినప్పటికీ ఇంటికి చేరుకోకపోవడంతో ఫిబ్రవరి 27న పోలీస్‌స్టేషన్‌లో కుటుంబ సభ్యులు కేసున మోదు చేశారు. దీంతో ఎస్సై రాణి చేప ట్టిి దర్యా ప్తులో బుధ వారం సంపత్‌రా ఫ్తుల్లి శివారులో కుళ్లి పోయి ఎముకలు అస్తిపంజరాన్ని ఆధారుకార్డు, బ్యాగు దుస్తులను బట్టి మిస్సైనా వీరస్వామి మృతి చెందినట్లు గుర్తించినప్పటికి కేస్ సెక్షన్ ఆల్టర్ చేసి పీఎంఆ నిమిత్తం వనపర్తి దవా ఖానకు తర లించినట్లు ఎస్సై తెలిపారు.

ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

గట్టు, మార్చి 12 : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా కొనసా గు తున్నాయి. ఆరోరోజు ద్వితీయ సంవత్సరం మ్యాథ్స్, బాటనీ, పొలిటికల్ సైన్స్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షాకేం ద్రాన్ని డెక్ మెంబర్స్ దేవేందర్‌రెడ్డి, పద్మావతి తనిఖీ చేశారు.

97.49 శాతం హాజరు

వనపర్తి టౌన్, మార్చి 12 : జిల్లావ్యాప్తంగా ఇంటర్ వార్షిక పరీక్షలు కొనసా గతున్నాయి. బుధవారం జరిగిన ద్వితీయ సంవత్సరం పరీక్షలో 97.49 శాతం విద్యార్థులు హాజరైనట్లు డీఐఈవో ఎర్ర అంజయ్య తెలిపారు. 5987 మంది విద్యార్థులకు గాను 5837 మంది విద్యార్థులు హాజరు కాగా 150 మంది గైర్హాజు ధైట్లు చెప్పారు.

ప్రజాపాలన కాదు.. అక్రమ అరెస్టుల పాలన

మదనాపురంలో మాజీ సర్పంచులను అరెస్టు చేసిన పోలీసులు

మదనాపురం, మార్చి 12 : కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహి స్తున్నది ప్రజాపాలన కాదు అక్రమ అరెస్టుల పాలన అని మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు కురుమూర్తి అన్నారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని బుధవారం అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మాజీ స ర్పంచులను పోలీసులు అరెస్టుచేసి మదనాపు రం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం బిల్లులు పెండింగ్‌లో పెట్టి, ని త్యం ప్రజల్లో ఉండి పనిచేసే సర్పం చులను, వారికుటుం బా లను రోడ్డుపైకి లాగే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వా నికి ప్రజలు తగినబుద్ధి చెబుతారన్నారు. అరెస్టు అయిన వా రిలో కురుమూర్తి, తిరుపతయ్య, కృష్ణ, శివ శంకర్‌నాయుడు, రాజ్‌కుమార్ ఉన్నారు.

ఖిల్లాఘనపరంలో..

ఖిల్లాఘణపురం, మార్చి 12 : రాష్ట్ర అ సెంబ్లీ సమావే

ఉండవల్లి పోలీస్‌స్టేషన్‌లో..

ఖిల్లాఘణపురంలో..

శాలు బుధవారం ప్రారంభమ వ్ుతుండ డంతో మాజీసర్పం చులు అసెంబ్లీ ముట్టడికి పిలు వ్ుచ్చారు. అసెంబ్లీ ముట్టడికి బయ లు దేుతున్న మండలంలోని మాజీసర్పం చులను ఎస్సై సురేశ్‌గౌడ్ ఆదేశాల మేరకు పోలీసులు అదుపులోకి తీసు కొని ఠాణాకు తరలించారు. ఒక్కో గ్రామానికి రూ.10లక్షల నుంచి రూ.25 లక్షలు రా వల్సి ఉందని వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

అసెంబ్లీ సాగాలంటే అరెస్టులు చేయాలా.

అలంపూర్